## జాతీయ రహదారి నిర్మాణంలో తొలగించే స్థిరాస్తుల సర్వే



రాజవొమ్మంగి, అక్టోబర్ 12, ప్రభాతవార్త : రాజవొమ్మంగి మండలంలో 516 ఈ జాతీయ రహదారి నిర్మాణ పనులు జరిగే రోడ్డు కు ఇరుప్రక్కల నష్టం జరిగే ఇళ్ళు, పొలాలు, చెట్లు, చెరువులు, స్థిరాస్తుల సర్వేను తహశీల్దారు వై.వి సుబ్రమణ్యాచారి ఆదేశాల ప్రకారం సచివాలయ సర్వేయర్లు గురువారం సర్వేని చేపట్టారు. జాతీయ రహదారి మండలంలో మర్రిపాలెం, జడ్డంగి, సింగంపల్లి, తంటికొండ, దూసరపాము, రాజవొమ్మంగి, సూరంపాలెం, కొండపల్లి, దాకరాయి,ఎస్.వణకరాయి, బోయిపాడు గ్రామాల మీదుగా కొయ్యూరు గ్రామం వరకూ 24 కి,,మి పరిధిలో ఇళ్ల నష్టం జరిగే వారి వివరాలు, పొలాలు, చెట్లు,అన్ని సమగ్ర సర్వే చేశారు. జాతీయ రహదారి సర్వే అధికారులు కూడా రోడ్డు - సర్వే మరలా చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్లు అప్పన్నరెడ్డి, అప్పన్నబాబు, దేవి, శివప్రభ అన్ని సచివాలయ సర్వేయర్లు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో అరాచక పాలన, మహిళలకు రక్షణ కరువు
### - భాజపా మండల అధ్యక్షులు కాళ్ళ ఫైర్




కాకినాడ రూరల్, అక్టోబర్ 12, (ప్రభాతవార్త): రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందని, మహిళలకు రక్షణ కరువైందని రూరల్ మండలం భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు కాళ్ళ ధనరాజు మండి పడ్డారు. రూరల్ మండలం వలసపాకల గ్రామంలో భాజపా జిల్లా కార్యాలయంలో పాత్రికేయుల సమావేశంలో కాళ్ళ ధనరాజు మాట్లాడుతూ దిశా చట్టం తీసుకువచ్చామనీ గొప్పలు చెప్పుకుంటున్న వైసిపి ప్రభుత్వం గత మూడేళ్లుగా దాదాపు 8 వందల పైచిలుకు మహిళలపై హత్యా అత్యాచారాలు జరిగితే తీసుకున్న చర్యలు స్పష్టం చేయాలనీ డిమాండ్ చేసారు. రూరల్ నియోజకవర్గంలో ఒక యువతి ప్రేమించలేదని నడిరోడ్డుపై దారుణంగా మెడపై నరికి హత్య చేయటం చూస్తే ఈ రాష్ట్రంలో చట్టం అమలు ఏవిధంగా ఉందో తెలుస్తుందనీ ఎద్దేవా చేసారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ఇస్తున్న నిధులు పక్కదారి పట్టించి సొంత నిధులుగా ప్రచారం చేసుకుంటున్నారని ఆరోపించారు. గ్రామాలలో పంచాయతీ సర్పంచ్ లు పరిస్థితి అగమ్య గోచరంగా తయారయ్యిందని పంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులు సైతం పక్క దారి పట్టించటం దారుణమని అన్నారు. గ్రామాలు దేశానికి పట్టుకొమ్మలనీ అంటారనీ అటువంటి గ్రామ పరిపాలన నిధులు సైతం రాష్ట్ర ప్రభుత్వం తమ చెప్పు చేతుల్లో ఉంచుకోవటం ప్రాజాస్వామ్యాన్ని అపహాస్యం చేయుటమేనని అన్నారు. ఈ సమావేశంలో అగ్రవరపు వెంకటేశ్వరరావు, గుమ్మెళ్ళ సత్యనారాయణ పాల్గొన్నారు.

## తిరుమల వాడపల్లి వెంకన్న బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికలు ఆవిష్కరించిన ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి



ఆత్రేయపురం, అక్టోబర్ 12( ప్రభాత వార్త )డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలంలో కోనసీమ తిరుమల గా ప్రసిద్ధిగాంచిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారిపదవ వార్షిక బ్రహ్మోత్సవాలు ఈ నెల 14 నుంచి 22 వరకు అత్యంత వైభవంగా నిర్వహించడానికి ఏర్పాట్లలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ విప్, పియుసి చైర్మన్, కొత్తపేట ఎమ్మెల్యే చి ర్ల జగ్గిరెడ్డి చేతులు మీదుగా ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించి ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. ఈ బ్రహ్మోత్సవాలలో అక్టోబర్ 14న శుక్రవారం శేష వాహన సేవ, 15న శనివారం హంస వాహన సేవ, 16న ఆదివారం హనుమద్వాహన సేవ, 17న సోమవారం సింహ వాహన సేవ, 18న మంగళవారం గరుడ వాహన సేవ, 19న బుధవారం సూర్యప్రభ వాహన సేవ, 20న గురువారం గజవాహన సేవ, 21న శుక్రవారం అశ్వవాహన సేవ, 22న శనివారం చక్రస్నానం కార్యక్రమాలు ఉంటాయని ఆలయ ఈవో ముదునూరి సత్యనారాయణ రాజు తెలిపారు. ఈ ఆహ్వాన పత్రికల ఆవిష్కరణ కార్యక్రమాలలో కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి తో పాటు, ఆలయ చైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు, ఆలయ ముదునూరి సత్యనారాయణ రాజు, ఆలయ పర్యవేక్షకులు ఎం రాధాకృష్ణ, శ్రీదేవి, సిబ్బంది రామానుజన్, ఆలయ కమిటీ సభ్యులు పి సురేష్ రాజు, మెర్ల వెంకటేశ్వరరావు, మన్యం భాను, ఏపుగంటి కనకారావు, శనగల సత్యనారాయణ, రొట్టె రాజబాబు, సాయి, ఆలయ అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆత్రేయపురం గ్రామంలో అభివృద్ధికి ఆటంకం కల్పిస్తున్నారంటూ
### జిల్లా కలెక్టర్ హిమాన్స్ శుక్ల కు సర్పంచ్ గడ్డం సుధా ఫిర్యాదు



ఆత్రేయపురం, అక్టోబర్ 12( ప్రభాత వార్త ) :డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మండల కేంద్రమైన ఆత్రేయపురం గ్రామంలో అభివృద్ధి పనులు చేసేందుకు అధికార పార్టీ నాయకులు ఆటంకం కలిగిస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని గ్రామ సర్పంచ్ గడ్డం సుధా మంగళవారం అమలాపురంలో జిల్లా కలెక్టర్ హిమాన్సు శుక్లాను కలిసి లిఖితపూర్వకంగా ఫిర్యాదు అందజేశారు. గ్రామంలో అధికార పార్టీ నాయకులు సొంత స్థలం లో డ్రైన్లు, సిసి రోడ్లు నిర్మించాలని తీవ్ర వత్తిడి చేస్తున్నట్లు ఆమె ఆరోపించారు. ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ సమావేశంలో గ్రామస్తులు కోరిన పనులు పక్కనపెట్టి, గ్రామ కార్యదర్శి సహకారంతో అధికార పార్టీ నాయకుని సొంత స్థలంలో పనులు చేయడానికి దొడ్డిదారిన తీర్మానం చేయడం సమంజసం కాదన్నారు. దళిత వర్గానికి చెందిన సర్పంచి అయినందున ఇలా వివిధ రకాలుగా వేధింపులకు గురిచేస్తూ న్నారని దీనిపై సమగ్రమైన విచారణను నిర్వహించి గ్రామపంచాయతీ అభివృద్ధికి సహకరించాల్సిందిగా సర్పంచ్ గడ్డం సుధా కోరారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట మండల టిడిపి అధ్యక్షులు ముదునూరి వెంకటరాజు ( గబ్బర్ సింగ్ )ఉన్నారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ హిమాన్సు శుక్లాకు వినతిపత్రం సమర్పించడంతోపాటు పత్రికలు, మీడియాకు వివరాలు అందజేశారు.

## పాఠశాల తరగతి గదుల నిర్మాణనికి భూమి పూజ...
### - విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణి

ఏటపాక : అక్టోబర్ 12( ప్రభాత వార్త): మండల పరిధిలోని లక్ష్మి దేవిపేట గ్రామంలో గల జి.పి.యస్. పాఠశాలలో నాడు నేడు కార్యక్రమం లో భాగంగా మంజూరు అయిన అదనపు తరగతి గదులు నిర్మాణానికి భూమి పూజ బుదవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యా శాఖాధికారి నీలి బాలరాజు మాట్లాడుతూ.. పేద విద్యార్థులు చదువు కోసం ఎంతో మంది దాతలు పుస్తకాలు బట్టలు రకరకాలు సహాయం చేస్తారు అయితే స్థానిక వాస్తవ్యులు రామ కృష్ణ రాజు పాఠశాల తరగతి గదుల నిర్మాణం కోసం భూమి దానం గా ఇవ్వడం చాలా సంతోషంగా ఉంది అని కొనియాడారు.ఈ భూ దానం తో వారి కుటుంబ పేరు చిరస్థాయిగా నిలిచిపోతుంది అని అన్నారు. అనంతరం వసుధ పౌండేషన్ అధ్వర్యంలో లో విద్యార్థులకు నోట్ పుస్తకాలు పెన్నులు అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకటేష్ ,పి.యం. సి సభ్యులు ప్రధానోపాధ్యాయులు కాక శివ శంకర్, సహోపాధ్యాయులు శీలం విజయ్ కుమారి తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన బి జే పీ పాదయాత్ర



చింతూరు ప్రభాతవార్త అక్టోబరు:12 బిజెపి పార్టీ ఆధ్వర్యంలో కునవరంలో ప్రారంభించిన పాదయాత్ర బుధవారం చింతూరులో ముగిసింది. డి వీ యస్ యన్ రమణా రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ప్రదర్శన పాదయాత్ర డప్పు వాయిద్యాలతో భారీగా ప్రదర్శనగా ఐటిడిఏ వరకు చేరింది. ఐ టి డి ఎ కార్యాలయం ఎదుట పి ఒ కు వినతి పత్రం అందజేశారు. ఈ వినతి పత్రంలో అన్నవరంలోని వంతెన త్వరగా పూర్తి చేయాలని పోలవరం ప్యాకేజీ త్వరగా ఇవ్వాలని ప్రభుత్వ హాస్పిటల్లో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కె కొత్తగూడెం లో జరిగిన భూ అవినీతిని సమగ్రంగా విచారణ చేపట్టాలని కోరారు. ముకునూరు గ్రామంలో భూమిలేని నిరుపేదలకు రెండు ఎకరాలు కేటాయించాలని కోరారు. ఈ ప్రదర్శన ఉద్దేసిస్తు జిల్లా ప్రధాన కార్యదర్శి కొండాలు దొర పాయం వెంకయ్య కొందరు సత్యనారాయణ జొజ్జిరెడ్డి తదితరులు ప్రసంగించారు. వీరు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం బాధ్యతల నుంచి తప్పుకొని కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్రాన్ని అప్పగించాలని ప్రభుత్వం చేస్తున్న బూటకపు సర్వేలను నిలుపు దల చేయాలని చింతూరు మండలంలో జల్ జీవన్ మిషన్ స్కీములో జరిగిన అవినీతిపై విచారణ చేయాలని పోడు భూములకు పట్టాలివ్వాలని ముకునూర్ గ్రామాన్ని పూర్తిగా ముంపు ప్రాంతంగా ప్రకటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళ నాయకురాలు మీడియం రమణమ్మ కారం దారయ్య, మడకం జానీ కడుపు రమణ మడకం రత్తయ్య వుఇక రత్తయ్య సన్యాసి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు

## దేవిచౌక్ లో అన్నదానానికి పోటెత్తిన భక్త జనం
### 8 వేల మంది వచ్చినట్లు అంచనా15 రకాల వెరైటీలతో అన్నదానం



గోకవరం, అక్టోబర్ 12. ప్రభాత వార్త :అన్నదానానికి వచ్చిన భక్తులను చూస్తే ఆకలి వేయదు.. ఆకులో వడ్డించిన వెరైటీలు గమనిస్తే కడుపు నిండిపోతుంది.. అన్నదానం ఇలా ఉంటుందా అనే అద్భుతమైన రీతిలో జరిగింది.. మహిళలకు ఒక చోట, మగవారికి వేరొక చోట ఏర్పాటు చేశారు.. ఎనిమిది వేల మందికి పైగా అన్నదాన కార్యక్రమానికి హాజరయ్యారు... బుధవారం గోకవరం దేవిచౌక్ లోని కనకదుర్గ అమ్మవారి ప్రాంగణంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని కమిటీ సభ్యులు నిర్వహించారు.. దసరా ఉత్సవాల అనంతరం ఏర్పాటు చేసిన అన్నదానానికి భారీ సంఖ్యలో వచ్చారు.. ముందు రోజు రాత్రి నుండి ప్రత్యేక ఏర్పాట్లు చేసుకుంటూ జాగ్రత్తలు తీసుకున్నారు.. ఖచ్చితంగా పదివేల మంది వరకు రావొచ్చని అంచనా వేశారు.. అందుకు తగ్గట్లుగా 15 రకాల వెరైటీలతో అన్నదానం చేశారు.. ఆలయం ప్రాంగణం, ప్రధాన రహదారి జనాలతో కిక్కిరిసిపోయింది..పోలీసులు ఎక్కడికక్కడ ట్రాఫిక్ కి అంతరాయం లేకుండా జాగ్రత్తలు తీసుకున్నారు.. పోలీసులు లేకపోతే భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యేది.. పోలీసులు చాలా బాగా పని చేశారు.. గోకవరం నుంచే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుండి జనాలు అన్నదానానికి వచ్చారు.. అలాగే ప్రయాణాలు చేసే వారు వచ్చి అమ్మవారి ప్రసాదం స్వీకరించారు.. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామంలో యువకులు చక్కగా వడ్డన చేశారు..భారీ స్థాయిలో జరిగిన అన్నదానానికి ప్రతి ఒక్కరు బావుందని చెప్పటం జరిగింది.. మబ్బులు వేసిన వర్షం రాలేదు.. దేవిచౌక్ అన్నదానం అదిరిపోయింది అనే మాటలు గట్టిగా వినిపించాయి..

## ఆడపడుచుల పండుగ "అట్లతద్ది"



అంబాజీపేట, అక్టోబర్ 12, ప్రభాతవార్త : అచ్చ తెలుగు పండుగ అట్లతద్దిను తెలుగింటి ఆడపడుచులు సంప్రదాయబద్ధంగా బుధవారం జరుపుకున్నారు. అశ్వీజ మాసం బహుళ తదియనాడు ఈ వ్రతాన్ని నూతనంగా వివాహం అయిన మహిళలు, యువతులు, ముత్తైదువులు చేసుకొంటారు. పెళ్లయిన మహిళలు క్రమం తప్పకుండా ఏడేళ్ల పాటు ఈ వ్రతాన్ని ఆచరిస్తే పేరంటాల్లుగా ఉండేందుకు అర్హత సాధిస్తారని చెబుతుంటారు. ఈ వ్రతాన్ని వ్రతంలో భాగంగా కొత్తగా పెళ్లయిన మహిళతోపాటు పేరంటాళ్ళు తెల్లవారుజామున లేచి శుచిగా తయారయ్యి ఆహార పదార్థములను వండుకొని అందరూ కలిసి భోజనం చేస్తారు. ఉట్టికింద ముద్ద తిని తొమ్మిది ఇళ్ళకు పైగా ఉయ్యాలలు ఊగాలనేది పూర్వికుల నానుడి. పగటి పూట పూర్తి ఉపవాసం చేసి సాయంత్రం కౌశిక, కాలువల వద్దకు వెళ్ళి గౌరీ దేవికి ప్రత్యేక పూజలు, ఇచ్చానమ్మా వాయనం... పుచ్చుకున్నానమ్మా వాయినం.. అంటూ పాటలు పాడుతారు. అనంతరం గోమాతను దర్శించుకునిని పూజలు చేశారు. సాయంత్రం చంద్రోదయం లేదా ఆకాశంలో చుక్క దర్శనం చేసుకుని పిండి వంటలను, అట్లను ఫలహారంగా తీసుకొంటారు. అనంతరం ముత్తైదువులకు వాయినాలు అందిస్తారు. ఈ సందర్భంగా యువతులు పాడే అట్లతద్దోయ్... ఆరు అట్లోయ్.. ముద్దపప్పో.. మూడట్లోయ్.. అంటూ పాడే పాటలు.. ఊయ్యాల ఊగిలాటలు రాను రాను కనమరుగవతున్నాయి.

## చంద్రబాబు, దత్తపుత్రుడు మతి భ్రమించి మాట్లాడుతున్నారు..
### వైసిపి మహిళా నేత జమ్మలమడక



కాకినాడ రూరల్, అక్టోబర్ 12(ప్రభాతవార్త): రాజధాని ఏర్పాటు కోసం చంద్రబాబు, ఆయన దత్త పుత్రుడు మతిభ్రమించి మాట్లాడుతున్నారని వైసీపీ మహిళా నేత జమ్మలమడక నాగమణి ఎద్దేవా చేశారు. మీడియాతో నాగమణి మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని ప్రాంతాలు సమానంగా అభివృద్ధి చెందాలని లక్ష్యంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మూడు రాజధానులు ఏర్పాటు కు శ్రీకారం చుట్టారని మూడు ప్రాంతాలు వికేంద్రీకరణ తర్వాత పూర్తిస్థాయిలో మూడు ప్రాంతాల అభివృద్ధి చెందుతాయన్నారు. అభివృద్ధి అంటే రాష్ట్ర మొత్తం జరగాలి అమరావతి ఒక్కటే కాదు అని స్పష్టం చేశారు. గత చంద్రబాబు హయాంలో గ్రాఫిక్స్ మాయజాలంతో ఆంధ్ర ప్రజలను అయోమయానికి గురి చేసేవారనీ, అసలు రాజధాని అమరావతి లేదనీ ఎవరు అన్నారనీ అన్నీ ప్రాంతాల్లో అభివృద్ధి జగనన్న లక్ష్యం అనీ లేని పోని భ్రమరావతీ గ్రాఫిక్స్ తో కుత్రిమ యాత్రలు తెలుగుసేన పార్టీ వాళ్ళు చేయటం విడ్డూరంగా ఉందన్నారు. మంత్రులపై, వైసిపి ప్రభుత్వం పై కొంతమంది తెలుగు దేశం,జనసేన పార్టీ వాళ్ళు చేస్తున్న వాక్యలుపై జమ్మలమడక స్పందించారు. గతంలో చంద్రబాబు హాయం లో పూర్తిస్థాయిలో అమరావతి నిర్మాణం ఎందుకు చేయలేకపోయారనీ, ప్రశ్నించారు.రాష్ట్రంలో సంక్షేమ, అభివృద్ధి పధకాలు ఓర్వలేక రాజధాని వ్యవహారం తీసుకువచ్చి కొంతమంది పెయిడ్ ఆర్టిస్టులతో రాజకీయ యాత్రలు చేస్తున్నారని దుయ్యబట్టారు.

## మల్లేపల్లి లో ఎమ్మెల్యే చంటిబాబు పలువురిని పరామర్శ



గండేపల్లి అక్టోబర్ 12 (ప్రభాతవార్త):గండేపల్లి మండలం మల్లేపల్లిలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన రామకుర్తి దుర్గను, రోడ్డు ప్రమాదంలో మరణించిన మారోజు మంగరాజు,మరో రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన వానాకాలపు నాగజ్యోతి, అకారణంగా మృతి చెందిన చింతల సత్యనారాయణ కుటుంబ సభ్యులను జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు పరామర్శించి తన ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని వ్యక్తం చేశారు.ఆయన వెంట ఎంపిపి చలగళ్ళ దొరబాబు, జెడ్ పిటిసి సభ్యులు పరిమి వెంకట లక్ష్మీ మంగతాయారుబాబు, దొమ్మా శ్రీను, మద్దిపట్ల రామకృష్ణ, బిత్రా రమణ, వైఎస్ఆర్ సి పి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉప సర్పంచ్ ను పరామర్శించిన ఎమ్మెల్యే చిట్టిబాబు



మామిడికుదురు. అక్టోబర్12 ప్రభాతవార్త : ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటివద్ద చికిత్స పొందుతున్న నగరం గ్రామ ఉప సర్పంచ్, వైఎస్సార్ పార్టీ సీనియర్ నాయకుడు అన్వర్ తాహెర్ హుస్సేన్ ను పి.గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు బుధవారం పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితి, యోగ క్షేమాలు అడిగి తెలుసుకొని కొన్ని రోజులు విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. నగరం గ్రామశాఖ అధ్యక్షుడు కడలి శ్రీనివాస్ గణపతి, జాలెం కృష్ణారావు, తాడి రామకృష్ణ, తవిటికి వెంకన్నబాబు,వానరాశి బాబి,మజహర్ అలి తదితరులు ఎమ్మెల్యే వెంట ఉన్నారు

# పేదల కోసమే నవరత్నాలు ఎమ్మెల్యే తెల్లం బాలరాజు



జీలుగుమిల్లి, అక్టోబర్ -12, ప్రభాతవార్త: పేదల కోసమే నవరత్నాలని పోలవరం శాసనసభ్యులు తెల్లం బాలరాజు పేర్కొన్నారు. మండలంలోని వంకా వారి గూడెం పంచాయతీలో బుధవారం ఆయన గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన వైకాపా ప్రభుత్వం పేదల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు గురించి వివరించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. పేద ప్రజలంతా నవరత్నాలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలనేదే వైకాపా ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలోవైకాపా నాయకులు సందా ప్రసాద్, బోదా శ్రీనివాస్ రెడ్డి,వనమా రామకృష్ణ, కుంజా చిన్న రాముడు, కక్కిరాల రాము, మండల పరిషత్ ఉపాధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ తో పాటు వివిధ శాఖల అధికార్లు పాల్గొన్నారు.

**ఆయుధ కర్మాగారం వద్దు:**

జీలుగుమిల్లి మండలంలో ఆయుధ కర్మాగారం నిర్మాణం వద్దు అంటూ సిపిఎం మరియు గిరిజన సంఘం నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ ఆయుధ కర్మాగారం విషయంపై రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేస్తానని అన్నారు. అనంతరం .ఈ విషయంపై గిరిజన సంఘం నాయకులు తెల్లం దుర్గారావు, గుడెల్లి వెంకటరావు ఎమ్మెల్యే బాలరాజుకు వినతిపత్రం అందజేశారు.

# లోగోను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ సమాజంలో ఫోటో గ్రాఫర్స్ సేవలు అద్వితీయం..

భీమవరం అక్టోబర్ 11(ప్రభాతవార్త ) : సమాజంలో ఫోటోగ్రాఫర్స్ సేవలు అద్వితీయమని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం రాత్రి స్థానిక క్యాంపు కార్యాలయంలో నూతనంగా ఏర్పడిన ప్రొఫెషనల్ ఫోటో ట్రేడ్ వెల్ఫేర్ జిల్లా అసోసియేషన్ లోగోను ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు సెల్ ఫోన్లు వచ్చిన తర్వాత ఫోటోగ్రాఫర్స్ కు వృత్తిపరంగా ఇబ్బందులు ఏర్పడ్డాయని అన్నారు. అయినప్పటికీ వృత్తినే నమ్ముకుని జీవిస్తున్న ఫోటోగ్రాఫర్స్ కు ప్రభుత్వ పరంగా అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వడ్డీ నటరాజ్( గిరి), ఉపాధ్యక్షులు రంగ సూర్య చినబాబు,



కన్వీనర్ వీర బాబి, కార్యదర్శి నాగు, కోశాధికారి నిమ్మల శ్రీనివాస్ ప్రసాదు దితరులు పాల్గొన్నారు.

# నిర్వాసితుల సమస్యలను పరిష్కరించాలి

వేలేరుపాడు, అక్టోబర్-12, ప్రభాత వార్త: సిపిఐ ఎంఎల్ ప్రజా పంథా వేలేరుపాడు మండల కమిటీ ఆధ్వర్యంలో పోలవరం ముంపు నిర్వాసితులు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కట్కూర్ గ్రామ సచివాలయం వద్ద ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమానికి పురెం లక్ష్మయ్య అధ్యక్షతన జరిగిన సభలో సిపిఐ ఎంఎల్ ప్రజా పంథా జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు షేక్ గౌస్ మాట్లాడుతూ టేకూరు, చింతలపాడు, సిద్ధారం, ఎడవెల్లి, చిట్టెం రెడ్డిపాలెం, ఎర్ర తోగు, కుంకుడు కొయ్యల పాకలు, బోళ్లపల్లి గ్రామాలను 41.15 కాంటూరు లో తీసుకొని పోలవరం నిర్వాసితులు నష్టపరిహారం ఇవ్వాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేయడం జరిగినది. కట్కూరు గ్రామములో ఇరవై రెండు కుటుంబాలకి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వాల్సి ఉండగా ఇంతవరకు ఇవ్వలేదని జూలై లో వచ్చిన గోదావరి వరదలు వల్ల ఈ గ్రామాలు మునిగిపోయినట్లు తెలిపారు. ఈ గ్రామాలను 41.15 కాంటూర్లో ఆర్ అండ్ ఆర్ ఇవ్వాలని అన్నారు . 45.72 కాంటూర్లో ఉన్న భూములకు నష్టపరిహారం ఇవ్వాలని జూలై నుండి ఈనాటి వరకు వరద ప్రభావం తో పంట పొలాలు తడి ఆరక దుక్కులు దున్నే పరిస్థితి లేకపోవడం వలన వ్యవసాయ పనులు సాగడం లేదు రైతు కూలీలు పనులు లేక అనేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వారి



కష్టాలను గుర్తించి ప్రభుత్వం గోదావరి వరద బాధితులకు ఇవ్వాల్సిన 10000 రూపాయలు ఇవ్వాలని ముంపు పేరుతో 2016 నుంచి ఈనాటి వరకు రైతాంగం అన్ని వర్గాల ప్రజలను . ఆదుకోవడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయని, ముంపు కష్టాలు ఇప్పట్లో తీరే పరిస్థితి లేదని పూర్తిస్థాయిలో సమగ్రంగా అన్ని రకాల.ప్యాకేజీ యిచ్చి గ్రామాలు కాళీ చేయాలని. 10/00000. జీవోను అమలు చేయాలని. 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకుల అందరికీ కటాఫ్ తేదీ లేకుండా ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వాలని అన్నారు.

# ప్రజా సమస్యలను బాధ్యతాయుతంగా పరిష్కరించాలి

పోడూరు, అక్టోబర్ -12, ప్రభాత వార్త: ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని పోడూరు జడ్పిటిసి గుంటూరి పెద్దిరాజు పిలుపునిచ్చారు. పోడూరు ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం ఎంపీపీ సబ్బితి సుమంగళి సాగర్ అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జడ్పిటిసి పెద్దిరాజు మాట్లాడుతూ మండలంలో అన్ని గ్రామాల్లోనూ జగనన్న కాలనీలో ఇళ్ల స్థలాలు మంజూరైన లబ్ధిదారులు పక్కా ఇళ్ళు నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేసేలా సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఎంపీపీ సుమంగళి సాగర్ మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వము అమలు చేయని విధంగా సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని, అర్హులైన వారందరికీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు సక్రమంగా వర్తించేలా ప్రజాప్రతినిధులు అధికారులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సర్పంచులు, ఎంపీటీసీలు చెప్పిన సమస్యలను సత్వరమే పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో పోడూరు సర్పంచ్ శెట్టిబత్తుల సువర్ణరాజు, ఎంపీటీసీ పోడూరి నాగరాజారావులు మాట్లాడుతూ కోడూరు గ్రామానికి ఆర్టీసీ బస్ సర్వీసు నడిపాలని , కవిటం లాకుల వద్ద ఆర్టీసీ రిక్వెస్ట్ స్టాప్ పెట్టాలని, ఆర్టీసీ అధికారులను కోరారు. కొత్త రేషన్ కార్డుల మంజూరులో తీవ్ర జాప్యం జరుగుతుందని , వ్యవసాయ భూములకు



పట్టాదారు పాస్ పుస్తకాలు మంజూరు చేయడంలో కూడా జాప్యం జరుగుతుందని తహసీల్దారు వి కృష్ణారావు దృష్టికి సమస్యను వివరించారు. కవిటం గ్రామాల సరిహద్దులో ఉన్న కాజా మేజర్ డ్రైన్ లో తోడు తొలగించాలని, గత రెండేళ్లుగా డ్రైన్స్ శాఖ అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నా తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారని, భారీ వర్షాలు కురిసినప్పుడు పంట చేలల్లోని నీరు లాగక పంటచేలు నీట మునిగే రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మండల పరిషత్ సమావేశంలో ఇన్చార్జి ఎంపీడీవో ఎం బలరామరాజు, వైస్ ఎంపీపీ ఇందుకూరి సీతారామరాజు, సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వృద్ధులకు సన్మానం

**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త :** అంతర్జాతీయ వృద్ధుల వారోత్సవాల్లో భాగంగా జంగారెడ్డిగూడెం బాపూజీ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మండలంలోని లక్కవరంలో బుధవారం సీనియర్ సిటిజన్స్ సబ్బి కనకరావు, వెంకటేశ్వరావు, తడికమళ్ళ రామకృష్ణలను సన్మానించారు. సంఘ వ్యవస్థాపక అధ్యక్షుడు కుకునూరి రామచంద్రరావు మాట్లాడుతూ తల్లిదండ్రులు వృద్ధుల పోషణ, సంరక్షణ చట్టం-2007కు సంబంధించిన అంశాలను సీనియర్ సిటిజన్స్‌కు వివరించారు. ఈ కార్యక్రమంలో సంఘ కార్యదర్శి కేదారేశ్వరరావు, కోశాధికారి కాళ్ళ వెంకటరామారావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి కె.కోటేశ్వరరావు, సంయుక్త కార్యదర్శి బోడా సత్యనారాయణ, గ్రామ పెద్దలు దల్లి పాపారావు, మాజీ సర్పంచ్ దల్లి గాంధీరెడ్డి, చిక్కాల



ఆంజనేయులు, బూసారపు కృష్ణ, చిక్కాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

# ఫిర్యాదులు అందితే కఠిన చర్యలు తప్పవని ....

భీమవరం: అక్టోబర్ 12(ప్రభాతవార్త ) నాణ్యతలో రాజీలేని విధంగా నాడు నేడు పనులు చేపట్టాలని, ఏదైనా జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి సంబంధిత అధికారులను హెచ్చరించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ శ్రీమతి పి. ప్రశాంతి పాఠశాలల్లో నాడు నేడు పనులు, స్కూల్ డ్రాప్స్ పై విద్యాశాఖ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సిమెంటు, ఇసుక నిష్పత్తులను కచ్చితంగా పాటించాలన్నారు. నాణ్యతలో రాజీ పడని విధంగా నాడు నేడు పనులను అధికారులు పర్యవేక్షించాలన్నారు. అలాగే ఎప్పటికప్పుడు నిర్మాణ పనుల ప్రతిష్టతను పాఠశాల ప్రధానోపాధ్యాయులు కూడా సరిచూసుకోవాలన్నారు. ఏజెన్సీలు పనులు పూర్తిచేసి వెళ్లిపోతాయని, పాఠశాలలను నడపాల్సిన బాధ్యత ప్రధానోపాధ్యాయులు పై ఉందనే విషయాన్ని గుర్తెరిగి నాణ్యతలో లోపం లేకుండా చూసుకోవాలన్నారు. నాడు నేడు కింద రెండో విడతలో 739 పాఠశాలలో పనులను చేపట్టడం జరిగిందన్నారు. కొన్ని పాఠశాలలో పనులు మందకోడిగా జరగడంపై సంబంధిత అధికారులపై జిల్లా కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పనులు చేపట్టడంలో అలసత్వం వహించే అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. పాఠశాలలో డ్రాప్ఔట్స్ పై ఎంఈఓలు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. డ్రాప్ఔట్స్ వున్న పాఠశాలను తనిఖీ చేసి, డ్రాప్ఔట్స్ కు గల కారణాలపై ఆయా గ్రామాల్లో విచారించాలన్నారు. 3,762 డ్రాప్స్ గుర్తించగా 3,480 మంది తిరిగి పాఠశాలలో చేరడం జరిగిందన్నారు. ఇంకా మిగిలి ఉన్న 282 మంది పిల్లలను పాఠశాలలో చేర్పించేందుకు కృషి చేయాలన్నారు. అంగన్వాడి సెంటర్లలో ఉన్న సమాచారాన్ని తీసుకుని ఐదు సంవత్సరాలు నిండిన పిల్లలను గుర్తించాలన్నారు. వారందరూ పాఠశాలలో చేరారా, లేదా అనేది తనిఖీ చేసుకోవాలని సూచించారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ ఎయిడెడ్, అన్ ఎయిడెడ్ పాఠశాలలో విధిగా ఫిర్యాదుల బాక్స్ ఉండాలన్నారు. ఫిర్యాదుల బాక్స్ తాళంను ఎంఈఓ ఆధీనంలో ఉంచుకోవాలని సూచించారు. పదిహేను రోజులకు ఒకసారి వెల్ఫేర్ అసిస్టెంట్ లేదా మహిళా పోలీస్ పోలీస్ ఆధ్వర్యంలో బాక్స్ ను ఓపెన్ చేసి



ఫిర్యాదులు వచ్చినట్లయితే మండల కమిటీనీ హాజరు పరిచి వారి సమక్షంలో ఫిర్యాదులను ఓపెన్ చేసి విచారణ కు పంపాలన్నారు. ఈ సమావేశంలో డిఇఓ ఆర్.వి.రమణ, ఏపీసి పి.శ్యాంసుందర్, ఆర్ డబ్లుఎస్ ఎస్ఇ ఎ.రామస్వామి, పంచాయతీరాజ్ ఎస్ఇ శ్రీనివాసరావు, భీమవరం, నరసాపురం డివిజనల్ డెవలప్మెంట్ అధికారులు కె.కిషోర్ కుమార్, కె.సిహెచ్ అప్పారావు, ఎంఈఓలు, ఇంజనీరింగ్ హెడ్స్, తదితరులు పాల్గొన్నారు.

# శివ ను కలిసిన ఉండి మండల పార్టీ నాయకులు



ఉండి. అక్టోబర్ 12, ప్రభాతవార్త :ఉండి నియోజకవర్గ టిడిపి మాజీ ఎమ్మెల్యే వేటుకూరి శివరామరాజు ను ఉండి మండల పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా హైదరాబాద్లో బుధవారం కలిశారు .ఈ నేపథ్యంలోనే ఉండి మండల పరిస్థితి ,స్థితిగతులు ,అకాల వర్షాలు ,మహాపాదయాత్ర ,వంటి విషయాలపై ఆరా తీయటం తో పాటుగా నాయకులు, కార్యకర్తలు ప్రజాప్రతినిధుల ,యోగక్షేమాల గురించి అడిగి తెలుసుకున్నారు ..ఈ సందర్భంగా శివ రామ రాజు మాట్లాడుతూ పార్టీకి పూర్వవైభవం తీసుకురావాలని కోరారు .అధికారమే ధ్యేయంగా ప్రతి కార్యకర్త ,ప్రజా ప్రతినిధి, నాయకులు ,పని చేయాలని విజ్ఞప్తి చేశారు .పాదయాత్ర నియోజకవర్గంలో విజయవంతమైందని పేర్కొన్నారు .రానున్న సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి గెలుపు ఖాయం అని ఆశాభావం వ్యక్తం చేశారు .మాట మతి సందర్భంలో టిడిపి మండల అధ్యక్షుడు జుత్తిగ శ్రీనివాసులు ,తెలుగు యువత మండల అధ్యక్షుడు చెన్నంశెట్టి హరి నాయుడు ,ఎన . ఆర్. పి .అగ్రహారం గ్రామ పార్టీ అధ్యక్షుడు కిన్నెర వెంకన్న ,గంధం సత్యనారాయణ లు మండలంలో పార్టీ కార్యకలాపాలను శివ కు వివరించారు.రానున్న ఎన్నికల్లో ఎంపీ ,ఎమ్మెల్యే గెలుస్తామని ధీమా అని వారు వ్యక్తం చేశారు .

# యువత మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలి

వేలేరుపాడు, అక్టోబర్ -12, ప్రభాతవార్త: యువతతు పదార్థాలకు దూరంగా ఉండాలని వేలేరుపాడు ఎస్ఐ ఆర్ శ్రీను పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి- భవిష్యత్తును బంగారం చేసుకోండి అనే నినాదంతో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్ఫలితాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బందితో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే ఎలిజాను పరామర్శించిన స్థానిక నాయకులు

లింగపాలెం ప్రభాతవార్త అక్టోబర్ 12 చింతలపూడి శాసనసభ్యులు ఉన్నమట్ల ఎలిజా ఇటీవల అనారోగ్య కారణంగా హైదరాబాదు హాస్పటల్ లో సర్జరీ అనంతరం డిఛార్జ్ తర్వాత వారిని హైదరాబాద్ వారి నివాసంలో యడవల్లి సర్పంచ్ కట్టుబోయిన రమేష్ నాయకులు చెన్నకేశవరెడ్డి పలువురు వైసిపి నాయకులు సర్పంచులు ఎంపీటీసీలు పరామర్శించటం జరిగింది...




# పోలవరం ఏఎంసీ పాలకవర్గ సమావేశం

**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త :** పోలవరం వ్యవసాయ మార్కెట్ కమిటి పరిధిలోని అభివృద్ధి పనులను సత్వరమే పూర్తి చేయాలని, రైతుల సౌకర్యార్థం సదుపాయాలు కల్పించాలని ఏఎంసి చైర్‌పర్సన్ కరాటం సీతాదేవి తెలిపారు. పోలవరం ఏఎంసీ పాలకవర్గ సమావేశం బుధవారం ఏఎంసీ ప్రధాన కార్యాలయం కొయ్యలగూడెంలో చైర్‌పర్సన్ కరాటం సీతాదేవి అధ్యక్షతన జరిగింది. సమావేశంలో వైస్‌చైర్మన్ ఎస్‌వీపీకేహెచ్.వెంకటరామభద్రరాజు (శ్రీనురాజు) పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు. ఏఎంసీ స్పెషల్ గ్రేడ్ కార్యదర్శి పీవీఎస్ఎస్.సుబ్బరాజు సమావేశంలో ఏఎంసీ పరిధిలో చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. ప్రస్తుతమున్న ఈ పాలకవర్గానికి ఇదే చివరి సమావేశం కాగా, ఈ నెల 15వ తేదితో పాలకవర్గం పదవీ కాలం పూర్తి అవుతుంది.



# ఇంజనీరింగ్ అంటే ఒక్క ఐ.టీ మాత్రమే కాదు

## స్వర్ణాంధ్ర చైర్మన్ సత్యనారాయణ

నరసాపురం -ప్రభాతవార్త : ఇంజనీరింగ్ విద్య అంటే ఒక ఐటి మాత్రమే కాదని మిగతా బ్రాంచిలు కూడా దేశానికి ఎంతో అవసరమని తద్వారా విద్యార్థులు కూడా వాటిలో చక్కటి భవిష్యత్‌ను పొందుతారని స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కళాశాలల చైర్మన్ కొండేటి సత్యనారాయణ అన్నారు. బుధవారం స్వర్ణాంధ్ర ప్రాంగణంలో రెండు ఇంజనీరింగ్ కళాశాలల్లో జరిగిన ఓరియంటేషన్ ప్రోగ్రామ్‌లో ఆయన మాట్లాడారు. కళాశాలలో నూతనంగా జాయిన్ అయిన ఇంజనీరింగ్ విద్యార్థులు వారి తల్లిదండ్రులతో భారీ సమావేశాన్ని ఏర్పాటుచేసారు. మూడు విభాగాలుగా జరిగిన ఈ సమావేశంలో చైర్మన్ సత్యనారాయణ మాట్లాడుతూ బి.టెక్ విద్యార్థులు చాలామంది కంప్యూటర్ విద్య అంటే కేవలం ఒక్క ఐటి మాత్రమేననే అపోహాలోవున్నారన్నారు. కంప్యూటర్ విద్యలోనే ఏడు విభాగాలున్నాయని బిటెక్‌లో మెకానికల్, సివిల్ చదివిన టాపర్‌లు కూడా కంప్యూటర్ రంగాన్ని ఎంచుకుంటున్నారని మల్టిబుల్ నైపుణ్యత కలిగివుండడం వల్ల మారుతున్నారన్నారు. మాతృభాష ద్వారా కూడా చాలామంది నైపుణ్యత పొందుతున్నారని కేవలం ఆంగ్ల విద్యతోనే నైపుణ్యత వస్తుందనేది అపోహ మాత్రమేనన్నారు. ఐటి సంస్థలు సైతం నేడు రెండు ఉద్యోగాలు చేసుకునే అవకాశాన్ని ఆలోచిస్తున్నాయన్నారు. ప్రతి విద్యార్థి కూడా ఐటి ఉద్యోగంలో విదేశాల్లో స్థిరపడాలనుకున్నప్పుడు ముందుగా డ్రైవింగ్ నేర్చుకోవడం వంటపని తెలియడం విద్యార్థిగానే పాస్‌పోర్టు కలిగివుండడం అవసరమన్నారు. ఆడిటర్ ఎం.వి. రామచంద్రరావు మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన పరిశ్రమ ఎంతో అవరమన్నారు. కళాశాల ట్రెజరర్ కొండవీటి త్రినాధ వెంకటేశ్వరస్వామి మాట్లాడుతూ స్వర్ణాంధ్ర యొక్క రూపురేఖలు గతం కన్నా ఎన్నోమార్పులు చెందాయని ఫ్యాకెల్టీ డిజిటల్ విభాగాలు లైబ్రేరి ప్లేస్‌మెంట్ తదితర వసతులు ఎన్నో పెరిగాయని వీటిని బిటెక్ విద్యార్థులు ఉపయోగించుకుని డిగ్రీతో పాటు ఉద్యోగ ఆర్డర్‌ను కూడా చేతితో తీసుకుని వెళ్లాలని అందుకు తగ్గట్టు కష్టపడాలన్నారు. డైరెక్టర్ అడ్డాల శ్రీహరి మాట్లాడుతూ స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కళాశాల రాష్ట్రంలో పేరుపడ్డ కొన్ని కళాశాలలో ముక్యమైనదిగా నిలిచిందని ఇందుకు అధ్యాపక రంగం అద్యాపకేతర రంగం విద్యార్థుల కృషి ప్రధానమన్నారు. కేవలం డిగ్రీ కోసమే కాకుండా బంగారు భవిష్యత్ కోసం కూడా విద్యార్దులు నిరంతరం పరిశ్రమించాలని తమ కలలను నిజం చేసుకునేలా నిత్యం క్రమశిక్షణతో కూడిన ముందడుగు ఎంతో అవసరమన్నారు. ప్లేస్ మెంట్ ఆఫీసర్ అమృత్ మాట్లాడుతూ కోర్ కంపెనీల అవకాశాలను విద్యార్దులు జారవిడుచుకోకుండా బిటెక్‌లోని ప్రతి బ్రాంచ్ విద్యార్థి కూడా కృషిచేయాలన్నారు. మెకానికల్ సివిల్ చదివిన వారికి కూడా మంచి జీతాలు వస్తున్నాయని ఏ రంగంలో ఉద్యోగం చేయాలన్నా ఇంజనీరింగ్‌లో ముందు ఇంగ్లీషు భాషలో మాస్టర్ కావాలని సూచించారు. ఈ కళాశాలలో ఆరు కొత్త ల్యాబ్‌లు పెట్టారని ఈ ఏడాది 158 మంది మంచి కంపెనీల్లో ఉద్యోగాలు పొందారన్నారు. ఎంత బాగా చదివినా మంచి మార్కులు వచ్చినా పర్సనాలిటీ అనేది మాత్రం ఇంటర్వ్యూలో చాలా ముఖ్యమని జాబ్ రావడం ఒక ఎత్తయితే దానిని నిలబెట్టుకోవడం మరో ఎత్తన్నారు. ఇందుకోసం విద్యార్దులు ముఖ్యంగా క్రమశిక్షణతో కూడిన విద్యను అలవర్చుకోవాలన్నారు. కోర్ కంపెనీల అవకాశాలను పొందడానికి కోడింగ్‌లో కూడా శ్రమించాలన్నారు. 41 కంపెనీల్లో ప్రాంగణ ఎంపికలకు గత ఏడాది అవకాశాలు కల్పించామన్నారు. కళాశాల కులపతులు ఎస్. సురేష్ కుమార్, పి. పండరీనాద్,వి. స్వామినాధన్, ఎ. గోపీచంద్ తదితరులు మాట్లాడారు.

# వానే గెలిచింది సి.ఎం పర్యటన 28న

నరసాపురం -ప్రభాతవార్త : మొత్తానికి వర్షం అనుకున్నంత పని చేసింది. ముఖ్యమంత్రి పర్యటన వాయిదా పడే వరకు పడుతూనేవుంది. ఎట్టకేలకు వర్సం దారికి రాకపోవడంతో ఎటూ దారులు బాగోక ముఖ్యమంత్రి పర్యటన 19 నుంచి ఈ నెల 28కి మార్చారు. పర్యటన ఖచ్చితంగా జరపడానికి వైకాపా నాయకులు, అధికారులు రేయింబవళ్లు కృషిచేసారు. పనులను మరింత ముమ్మరం చేసారు.

# చంద్రబాబుది నకిలీ పోరాటం



అత్తిలి -ప్రభాతవార్త : అమరావతిని రాజధాని చేయాలంటూ చంద్రబాబు డైరెక్షన్‌లో జరుగుతున్న అమరావతి ఉద్యమం కేవలం రాజకీయం కోసం చంద్రబాబు నడిపిస్తున్న నకిలీ పోరాటమని అత్తిలి ఎఎంసి చైర్మన్ బుద్ధరాతి భరణీ ప్రసాద్ అన్నారు. అయితంపూడిలో జరిగిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పైబోయిన సత్యనారాయణ, కంకటాల సతీష్, అబీబుద్దీన్, రంభ సూరిబాబు, చిటికెన వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# నిడదవోలు మండలంలో ఈ క్రాఫ్ట్ నమోదు 100% పూర్తి



నిడదవోలు అక్టోబర్ 12 ప్రభాతవార్త :వ్యవసాయ ఉద్యాన శాఖల ద్వారా చేపడుతున్న ఈక్రా బుకింగ్ ఇప్పటివరకు నిడదవోలు మండలంలో100% పూర్తయినది. నిడదవోలు మండల వ్యవసాయ అధికారి జి సత్యనారాయణ తెలిపారు. అన్ని రకాల పంటలకు సంబంధించి 22,280 ఎకరాలు ఈక్రాప్ చేయడం జరిగిందని ఆయన అన్నారు. కావున రైతు లందరూ తమ పంట నమోదును పరిశీలించుకొని, తమ వెలిముద్ర ద్వారా (%వనిఎష% ద్వారా) ధ్రువీకరించుకోవాలని ఆయన తెలిపారు. కావున రైతులందరూ తప్పనిసరిగా ఈకేవైసీని సంబంధిత వ్యవసాయ విస్తరణ సహాయక లను ప్రత్యక్షముగా బయోమెట్రిక్ ద్వారా గాని లేదా ఓటీపీ ద్వారా నమోదు చేసుకోవాలని ఇప్పటి వరకూ మండలంలో 10,669 రైతులకు గాను 7,696 మంది %వనిఎష% పూర్తి చేయడం జరిగిందని మిగిలిన రైతులు ఈ కేవైసీ చేయించుకోవాలని ఆయన తెలిపారు . వ్యవసాయ మరియు అనుబంధ శాఖల ద్వారా ప్రభుత్వము కల్పించే వివిధ రకాలైన లబ్ధి ,ముఖ్యముగా పంట నష్టపరిహారం పంట బీమా, ధాన్యం కొనుగోలు, రైతు భరోసా పంట రుణాలు మొదలగునవి వినియోగించుకోవాల్సిందిగా ఆయన తెలిపారు.

# ప్రజల మధ్యలో మంత్రి వనిత ఎక్కడకి వెళ్ళినా.. నీరాజనాలు



చాగల్లు, అక్టోబర్12,ప్రభాత వార్త : రాష్ట్రం లో అభివృద్ధి సంక్షేమ పథకాలు ఎంతవరకు మీకు చేరుతున్నాయి, మీ అభిప్రాయం తెలుసుకోవటానికి ఇంటింటికీ రావడం జరిగిందని రాష్ట్ర హోంమంత్రి డా. తానే టి వనిత అన్నారు. బుధవారం సాయంత్రం చంద్రవరం గ్రామ ములో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా మంత్రి తానేటి వనిత మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహ న్ రెడ్డి మూడేళ్ల పాలన లో ప్రతి ఇంటికి అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందుతున్నాయని , వాటిని ప్రజలకు వివరించేందుకు మీ వద్దకు జగనన్న ఆదేశాలతో రావడం జరిగిందన్నారు. ఇప్పుడు ఎన్నికలు ఉన్నాయా అని వృద్ధురాలు అడుగగా మంత్రి పై విధంగా స్పందించారు. నాడు నేడు పథకం లో అభివృద్ధి చెందిన ప్రభుత్వం పాఠశాల ను పరిశీలించారు. గ్రంథాలయం లో పుస్తకాలు ప్రదర్శన ను మంత్రి పరిశీలిం చారు. సంక్షేమ పథకాల గురించి ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ ఫలాలు అందు తున్నాయా లేవా అని అడిగి తెలుసుకున్నా రు. ఏ ఏ పథకాలు అందాయో తెలుసుకున్న, మంత్రికి వృద్దులు ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ 2023 జనవరి కి బి.250 పెంచి రూ.2750 పెన్షన్ ఇస్తామని, ఆ పై వొచ్చే ఏడాదికి ఇచ్చిన మాటకు కట్టుబడి పెన్షన్ మూడు వేలు ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రతి ఇంటికీ వెళ్లి వృద్ధులతో ఎంతో ఆప్యాయంగా మంత్రి పలకరించడం జరిగింది. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి కుల మత రాజ కీయాలకు అ తీతం గా సంక్షేమ పథకాలు అందు తున్నాయని తెలిపారు. లబ్ధి దారులు మూ డేళ్ల అమ లు చేసిన పథకాలు అభివృద్ధి గురించి అడిగి ప్రజ లకు వివ రించారు.

# ఎమ్మెల్యేను పరామర్శించిన వైసీపీ నాయకులు



జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : హైదరాబాద్‌లో చికిత్సలో భాగంగా విశ్రాంతి తీసుకుంటున్న చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజాను బుధవారం జంగారెడ్డిగూడెంకు చెందిన పలువురు వైసీపీ నాయకులు పరామర్శించారు. త్వరగా కోలుకుని ప్రజాక్షేత్రంలోకి రావాలని పార్టీ శ్రేణులు ఆకాంక్షించారు. బత్తిన చిన్న, ఓరుగంటి నాగేంద్రకుమార్, గెద్దాడ శ్రీనివాసరావు, కంచుమర్తి ప్రకాష్, కోఆప్షన్ సభ్యులు అమీర్ తదితరులు పాల్గొన్నారు.

# మూడు రాజధానులకు మద్దత్తుగా బైక్ ర్యాలీ



అత్తిలి -ప్రభాతవార్త : అత్తిలిలో మూడు రాజధానులకు మద్దత్తుగా వైసిపి నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. పార్టీ కార్యాలయం నుండి అత్తిలి మండలంలో ర్యాలీ జరిగింది. మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు ర్యాలీని ప్రారంభించారు. అధ్యక్షులు పైబోయిన సత్యనారాయణ ఆధ్వర్యంలో ర్యాలీ జరిగింది. ర్యాలీలో అబీబుద్దీన్, కంకటాల సతీష్, సింగంశెట్టి శ్రీనివాసు, ఆకుల పండుస్వామి, గంటా నాగరాజు, రాయుడు ధర్మాజి తదితరులు పాల్గొన్నారు.

# దేవికకు కొవ్వొత్తులతో నివాళి



నరసాపురం -ప్రభాతవార్త : ప్రేమోన్మాది చేతిలో బలైపోయిన దేవికకు తెలుగుదేశం పార్టీ మహిళా విభాగం ఆధ్వర్యంలో డాక్టర్ శిరిగినీడి రాజ్యలక్ష్మి తదితరులు కొవ్వొత్తులతో నివాళు లర్పించారు.నిందితులను ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ద్వారా త్వరితగతిన కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేసారు. ఇటువంటి ఆటవిక మృగాలకు ప్రజలే బుద్ధిచెప్పే రోజులు వస్తాయన్నారు. రాష్ట్రం అత్యాచారాల్లో ముందుకు సాగడం తప్ప మహిళలకు న్యాయం జరగడంలేదన్నారు. తిరుమాని శశీదేవి, గుడాల సునీత, కొలచన పద్మ, బూరా చిన్నాయమ్మ, బస్వాని నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాసుపత్రిలో మందుబాబుల వీరంగం



జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో బుధవారం సాయంత్రం ముగ్గురు మందుబాబులు వీరంగం చేయడంతో ఆసుపత్రి సిబ్బంది భయాందోళనలకు గురయ్యారు. జంగారెడ్డిగూడెం డాంగే నగర్‌కు చెందిన పల్లి రామారావు మద్యం మత్తులో బ్లేడుతో కోసుకుని గాయాలు పాలవ్వడంతో అతని మిత్రులు 108 వాహనానికి ఫోన్ చేశారని, ఆ వాహనం సకాలంలో రాకపోవడంతో రామారావు మిత్రులు అతడిని మోటారు సైకిల్‌పై ఆసుపత్రికి తీసుకొచ్చారు. ఆసుపత్రిలో వెంటనే వైద్యం ప్రారంభించకపోవడంతో అతని మిత్రులు ముగ్గురు ఆసుపత్రి ఆవరణలో ఉన్న పూల కుండీలను ధ్వంసం చేశారు. దీనిని నిలువరించడానికి వచ్చిన సెక్యూరిటీ సిబ్బందిపై దౌర్జన్యం చేయుడానికి ప్రయత్నించినట్లు తెలిసింది. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడకు చేరుకుని ఆసుపత్రిలో విధ్వంసం చేసిన వారిని అరెస్టు చేసి, పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. దీనిపై ఆసుపత్రి డ్యూటీ డాక్టర్ షాలిని జంగారెడ్డిగూడెం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆమెతో ఆసుపత్రి అభివృద్ధి కమిటి సభ్యులు రాపోలు భావన రుషి ఉన్నారు. డ్యూటీ డాక్టర్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఇదిలా ఉండగా గాయపడిన యువకుడు ఆసుపత్రి నుంచి పరారైనట్లు తెలుస్తోంది. అతని కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. పూర్తి సమాచారం కోసం ప్రభాతవార్త ప్రయత్నించగా పోలీసులు వివరాలు అందించలేదు.

**అవుట్‌పోస్టు ఎత్తివేత :**

దశాబ్దాల నుంచి జంగారెడ్డిగూడెం ప్రభుత్వాసుపత్రిలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన పోలీస్ అవుట్ పోస్టు సుమారు వారం, పది రోజుల నుంచి ఒక్క పోలీసును నియమించకపోవడంతో పలువురు ఆశ్చర్యపోతున్నారు. తిరిగి ఆసుపత్రి అవుట్ పోస్టును ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలను ప్రజలు కోరుతున్నారు.

# మత్తులో జీవితాన్ని చిత్తు చేసుకోవద్దు



జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : మద్యం, మాదక ద్రవ్యాల మత్తులో జీవితాలను చిత్తు చేసుకోవద్దని జంగారెడ్డిగూడెం సీఐ బాలసురేష్‌బాబు అన్నారు. బుధవరం జంగారడ్డిగూడెం విద్యావికాస్ డిగ్రీ కళాశాలలో మద్యం, మాదక ద్రవ్యాల వినియోగం - దాని వల్ల కలిగే అనర్థాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ బాలసురేష్‌బాబు మాట్లాడుతూ క్షణిక ఆనందం కోసం మాదకద్రవ్యాలకు బానిసైతే జీవితాంతం బాధపడాల్సి వస్తుందన్నారు. ఎస్ఈబీ ఎస్సై మస్తాన్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వినియోగంవల్ల విద్యార్థుల జ్ఞాపకశక్తి నశిస్తుందన్నారు. చిరు ప్రాయంలోనే శారీరక రుగ్మతలకు గురికావలసి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇండియన్ నేషనల్ మెమొరీ చాంపియన్ షిప్ సాధించిన తండ్రీకూతుళ్ళు



**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త :** హైదరాబాద్‌లో జరిగిన ఇండియన్ మెమొరీ చాంపియన్ షిప్-2022లో జంగారెడ్డిగూడెం పట్టణంలోని ప్రతిభ ఇంగ్లీష్ మీడియం స్కూలు డైరెక్టర్ కాసర సుబాష్‌రెడ్డి, ఐదవ తరగతి విద్యార్థిని ప్రతిభా సరోజారెడ్డి పాల్గొన్నారు. ఇందులో తండ్రీ కూతుళ్ళు మెడల్స్ సాధించి జంగారెడ్డిగూడెం కీర్తిని జాతీయ స్థాయిలో ఇనుమడించారు. సుభాష్ రెడ్డి ఓవరాల్‌గా 10వ స్థానంలో నిలవగా, ఆయన కోచింగ్ ఇచ్చిన కుమార్తె ప్రతిభా సరోజారెడ్డి కిడ్స్ కేటగిరిలో మూడవ స్థానాన్ని సాధించి కాంస్య పతాకాన్ని చేజిక్కించుకున్నారు. ఇంతటి ఘనత సాధించి తండ్రీ కూతుళ్ళను బుధవారం ప్రతిభ ఇంగ్లీష్ మీడియం స్కూలులో జరిగిన అభినందన సభలో ఘనంగా సత్కరించారు. విజేత ప్రతిభ మాట్లాడుతూ భవిష్యత్‌లో ఇండియాకు ప్రాతినిధ్యం వహిస్తూ వరల్డ్ చాంపియన్ షిప్‌లో తన తండ్రి, తాను పాల్గొనే విధంగా కృషి చేస్తానని చెప్పారు. సుభాష్‌రెడ్డి మాట్లాడుతూ ముమ్ముందు ఇలా ఎన్నో విజయాలు సాధిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూలు యాజమాన్యం, విద్యార్థులు, టీచర్లు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పోలియో నివారణకు నిధి సేకరణ ప్రారంభం

**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త :** అంతర్జాతీయ రోటరీ ఆధ్వర్యంలో పోలియో నివారణ నిధిని ప్రతీ ఏటా సేకరించి చిన్నారులు వైకల్యం బారిన పడకుండా సామాజిక బాధ్యతతో రోటరీ జంగారెడ్డిగూడెం నిధిని సేకరిస్తోందని రోటరీ క్లబ్ అధ్యక్షుడు దాకారపు కృష్ణ అన్నారు. జంగారెడ్డిగూడెంలోని తన కార్యాలయంలో బుధవారం అంతర్జాతీయ రోటరీ పోలియో నివారణ నిధి సేకరణ కార్యక్రమం రోటరీ సహాయ కార్యదర్శి కొమ్ముకూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రారంభమైంది. ముఖ్య అతిథిగా రోటరీ వ్యవస్థాపక సభ్యులు చామర్తి శ్రీరాములు 2022-23 సంవత్సర నిధి సేకరణ ప్రారంభించి తొలి విడతగా రూ.3వేలను దాకారపు కృష్ణకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రచాక కరపత్రాలను, సామాగ్రిని విడుదల చేశారు. రోటరీ జిల్లా గవర్నర్ విశ్వనాధం భాస్కర్ రామ్ సారథ్యంలో 2022-23 సంవత్సరం రోటరీ జిల్లా పోలియో నిధి సేకరణకు మెగాస్టార్ చిరంజీవి ప్రచార కర్తగా నిలవడం విశేషమని పేర్కొంటూ గవర్నర్ నుంచి క్లబ్‌కు చేరిన సామాగ్రిని సభ్యులకు దాకారపు కృష్ణ అందజేశారు. చామర్తి శ్రీరాములు, సహాయ కార్యదర్శి కొమ్ముకూరి నాగేశ్వరరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సభ్యులు గణిత ఆనందప్రసాద్, రొంగల దేవీప్రసాద్, మానికల గంగాధర్, బవిరిశెట్టి తిలక్ తదితరులు పాల్గొన్నారు.

# పరామర్శ



పోడూరు, అక్టోబర్-12, ప్రభాతవార్త: మండలంలోని మట్టపర్రు గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు తంగెళ్ళ పురుషోత్తం ఇటీవలే అనారోగ్యంతో మరణించారు. పెద్దకార్యం కార్యక్రమంలో పాల్గొని పురుషోత్తం చిత్రపటానికి పూలమాలలు వేసి జిల్లా పరిషత్ చైర్మన్ మరియు వైకాపా పాలకొల్లు నియోజకవర్గం ఇంచార్జ్ కవురు శ్రీనివాస్ ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో డిటిడిసి బాబు గారు, మండల వైస్ ఎంపీపీ గుబ్బల సత్యనారాయణ గారు, మండల, గ్రామ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఐసీడీఎస్ డ్రాయింగ్ఆఫీసర్ గా గంగవరం సి.డి పి.ఓ. లక్ష్మి

రాజవొమ్మంగి అక్టోబర్ 12, ప్రభాతవార్త : రాజవొమ్మంగి ఐ.సి.డి.ఎస్. ప్రాజెక్ట్ డ్రాయింగ్ ఆఫీసర్ గా గంగవరం సి.డి.పి.ఓ, సి.హెచ్. లక్ష్మి నియమిస్తూ మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ నుండి ఉత్తర్వులు జారీ అయ్యాయి, రెండు రోజులులో డి. డి. ఓ. గా బాధ్యతలను తీసుకోవడం జరుగుతుందని లక్ష్మి అన్నారు. రాజవొమ్మంగి ప్రాజెక్ట్ సి డి పి ఓ, ఉన్నప్పటికి డ్రాయింగ్ హోదా లేకపోవడంతో నాలుగు నెలలుగా, సూపర్ వైజర్స్ , సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్, డి.ఇ.ఓ, స్వీపర్ లకు నాలుగు నెలలుగా జీతాలు లేవు, ఏప్రిల్ నెలలు నుండి సెప్టెంబర్ నెల వరకూ బడ్జెట్ ఉన్నా ,101 అంగన్వాడీ కేంద్రాలకు బిల్లులు అవ్వలేదు. ఈ విషయాలపై వార్త లో ప్రత్యేక కథనాలు వెలువడటం జరిగింది.

## ప్రతి ఒక్కరికి బ్యాంక్ అకౌంట్ కలిగి ఉండాలి



గండేపల్లి అక్టోబర్ 12 (ప్రభాతవార్త) :గండేపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో బి కెఎస్ఎస్ రామన్ ఆధ్వర్యంలో గ్రామంలో ప్రతి ఒక్కరికి బ్యాంకు ఎకౌంటు కలిగి ఉండాలి అనే కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎంపీపీ చలగళ్ల దొరబాబు హాజరయి మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఒక్కరికి బ్యాంక్ అకౌంట్ కలిగి ఉండాలని, ఇప్పటివరకు గ్రామంలో ఎకౌంటు లేని వారిని గుర్తించి ప్రతి ఒక్కరికి ఎకౌంటు ప్రారంభం చేయడం జరుగుతుందన్నారు. బ్యాంకు ఎకౌంటు ఉండి, ఆధార్ అనుసంధానం అవని వాళ్ళని గుర్తించి, వారందరి చేత ఆధార్ అనుసంధాన కార్యక్రమం పూర్తి చేస్తారన్నారు. ప్రధానమంత్రి జీవన్ జ్యోతి సుమారు రూ 400, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన రూ 20 రూపాయలు బీమా లను ప్రతి ఒక్కరు చేయించుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు. సాధారణ మరణానికి 2 లక్షల రూపాయలు, యాక్సిడెంట్ మరణానికి 2 లక్షల రూపాయలు, చిరు వ్యాపారస్తులకు ముద్ర లోన్స్, ఎకౌంట్ కలిగి ఉన్న రైతులందరికీ కిసాన్ క్రెడిట్ కార్డులు ఇవ్వడం జరుగుతుందన్నారు. సచివాలయ సిబ్బందికి,వివోఏలకు, ఫీల్డ్ అసిస్టెంట్లకు, వాలంటీర్ల కు పంచాయతీ కార్యదర్శులచే అవగాహన కలిగించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలోఈవోపిఆర్డి మూర్తి, జడ్ రాగంపేట యుబిఐ మేనేజర్ అనిల్, గండేపల్లి ఎస్బిఐ మేనేజర్ రమేష్ కుమార్, మురారి బిఓబి మేనేజర్ గౌతమ్, ఏపిఎం సన్యాసిరావు, వ్యవసాయాధికారి సద్గురుమూర్తి, ఏపీవో గంగా, ఈసీ రమేష్, కార్యదర్శులు శిరీష,నాగమణి,చంద్రశేఖర్,రవి, సీసీలు, మండల పరిషత్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## లారీలపై అధిక లోడు వేస్తే కేసులు తప్పవు ఎం వి ఐ శ్రీనివాసరావు

## అర్ధరాత్రి రహదారిపై తనిఖీలు - మూడు లారీలు సీజ్



శంకవరం అక్టోబర్ 12 ప్రభాతవార్త : లారీలు పరిమితి కన్నా అధిక బరువు తో సరుకు రవాణా చేస్తే కేసులు తప్పవని కత్తిపూడి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బొక్క శ్రీనివాసరావు పేర్కొన్నారు ఓవర్ లోడుతో ఇసుకను తరలిస్తున్న వాహనాలపై రవాణా శాఖ అధికారులు మంగళవారం అర్ధరాత్రి కొరడా రులపించారు మూడు వాహనాలను సీజ్ చేశారు దీనికి సంబంధించి కత్తిపూడి మినీ రవాణా కార్యాలయ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బొక్క శ్రీనివాసరావు మాట్లాడుతూ రాజమండ్రి నుండి విశాఖపట్నం ఇసుక తరలిస్తున్న లారీలను తనిఖీ చేసే లారీలో పరిమితి కన్నా ఓవర్ లోడ్ తో ఉండడంతో మూడు లారీలను పట్టుకొనే 1,40,000 అపరాధ రుసుము వేసేమన్నారు వాహనం పరిమితికి మించి అధిక లోడుతో ప్రయాణించడం వల్ల రహదారులు శిథిలం కావడంతోపాటు వాహనాన్ని కంట్రోల్ చేయడం కూడా కష్టమవుతుందని అని తెలిపారు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నిత్యం వాహనాలపై తనిఖీలు చేపట్టడం జరుగుతుందని గతంలో రౌతులపూడి మండలం నుంచి అధిక లోడ్ తో తరలిస్తున్న వాహనాలను సీజ్ చేసి రెండు లక్షల అపరాధ రుసుము వసూలు చేయడం జరిగిందని ఆయన తెలిపారు వాహన యజమానులు వాహన పరిమితి మేరకే సరుకులు రవాణా చేసుకోవాలని నిత్యం వాహనాలు తనిఖీ చేపట్టడం జరుగుతుందని రవాణా శాఖ నియమాలు పాటించి వాహన డ్రైవర్లకు విధిగా లైసెన్స్ కలిగి ఉండాలని వాహనాలు రికార్డులు సక్రమంగా ఉంచుకోవడం టాక్స్ సకాలంలో చెల్లించాలని ఆయన కోరారు ఆయన వెంట సిబ్బంది పాల్గొన్నారు

## ఆంధ్రా శబరిమలై కి స్వాములు సైకిల్ పై యాత్ర



శంఖవరం అక్టోబర్ 12 ప్రభాతవార్త :విజయదశమి ముగిసిందంటే గ్రామాల్లో స్వాములు సందడే నెలకొంటుంది గ్రామాల్లో ఏ ఆలయం వద్ద చూసిన స్వాముల పూజలతో సందడి నెలకొంటుంది పచ్చని ప్రకృతి రమణీ దృశ్యాల మధ్య కొలువైన ఆంధ్ర శబరిమలై అయ్యప్ప దర్శనానికి నిత్యం స్వాముల సంఖ్య పెరుగుతుంది సామర్లకోట మండలం అచ్చంపేట గ్రామానికి చెందిన లక్ష్మణరావు గురుస్వామి ఆధ్వర్యంలో 15 మంది స్వాములు బుధవారం సైకిళ్లపై అచ్చంపేట నుండి బయలుదేరి శరణు ఘోష చెప్పుకుంటూ ఆంధ్రా శబరిమలై అయ్యప్పని దర్శించుకున్నారు సైకిల్ పై వచ్చిన స్వాములకు ఆంధ్ర శరణ చైర్మన్ కుసుమంచి శ్రీనివాసరావు స్వాగతం పలికి అభినందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర శబరిమలై చేరుకోగానే భక్తుల్లో మానసిక ప్రశాంతత ఆనందం లభిస్తుందని ఆధునిక యాంత్రిక జీవనాన్ని మరిచిపోయి అయ్యప్ప తత్వం ఏర్పడుతుందన్నారు స్వామివారి దర్శించుకునే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించామని ప్రముఖ రోజుల్లో నిత్యం అన్నదానం కూడా ఏర్పాటు చేశామని ఆయన తెలిపారుఆంధ్రా శబరిమలై కి సైకిల్ యాత్రలో దేగల వెంకటేష్, యర్రశెట్టి రేవంత్,మద్దేపల్లి సత్తిబాబు, తాలటం లోవ బండి రమణ తదితరులు ఉన్నారు

## నాడు నేడు పనులు డిసెంబర్ 31కి పూర్తి కావాలి
## యం.పి.డి.ఓ. కె. బాపన్నదొర



రాజవొమ్మంగి, అక్టోబర్ 12, ప్రభాత వార్త. నాడు నేడు పనులు డిసెంబర్ 31కి పూర్తి అయ్యేలా సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్లు కృషి చేయాలని రాజవొమ్మంగి యం.పి.డి ఓ. కె. బాపన్నదొర అన్నారు. గురువారం ఎంపీడీవో కార్యాలయం మీటింగ్ హాల్లో ఐదు శాఖల మండల స్థాయి అధికారులతో ఇంజనీరింగ్ అసిస్టెంట్లు సమావేశం జరిగింది నాడు నేడు రిజిస్టర్లు పనుల్లో నాణ్యతతో బాటు వేగంగా పూర్తి కావాలని గిరిజన సంక్షేమ శాఖ ఏఈ వీరభద్ర రావు అన్నారు. ప్రభుత్వ గృహనిర్మాణంలో ఇసుక రవాణా కు అనుమతి పత్రాలు వెంట ఉండాలని ఎ. ఇ.చలపతి తెలిపారు. ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వ సహాయం లబ్ధిదారులకు వివరించాలన్నారు జనజీవన మిషన్ లో భాగంగా 42 పనులకు 30 పూర్తయ్యాయని మిగతా పనులు పూర్తి కావడానికి సమస్యలు ఉంటే తెలియజేయాలని ఆర్.డబ్ల్యూ.ఎస్ ఏ.ఈ మణికంఠ అన్నారు ఈ కార్యక్రమంలో యం.పి.డి ఓ. కె. బాపన్న దొర, హౌసింగ్ ఎ ఇ. చలపతి, ఎ.ఇ.యాళ్ళ వీరభద్రరావు, మండల జె. ఇ. సి హెచ్. రవితేజ, ఆర్.డబ్ల్యూ.ఎస్ ఏ.ఈ మణికంఠ, అన్ని పంచాయితీ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## అయినవిల్లి మండల సర్వసభ్య సమావేశంలో రసాభాస సమావేశంలో నిరసన తెలిపిన సర్పంచులు

### ఎన్ని అడ్డంకులు ఎదురైనా సంక్షేమ పథకాలు ఆగడం లేదు : ఎమ్మెల్యే చిట్టిబాబు



అయినవిల్లి, అక్టోబర్ 12 ( ప్రభాత వార్త ) : ఒకపక్క వర్షాలు.. మరోపక్క వరదలు ఇలా ఎన్ని అడ్డంకులు ఎదురైనా సంక్షేమ పథకాలు ఎక్కడా ఆగడం లేదని అంబేద్కర్ కోనసీమ జిల్లా పి. గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు అన్నారు. అయినవిల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మట్టపర్తి నాగ విజయలక్ష్మి పండు అధ్యక్షతన బుధవారం జరిగిన సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మండల పరిషత్ నిధులు కేటాయింపులో టిడిపికి ఒకలాగా , జనసేనకు మరోలాగా , వైఎస్ఆర్సిపికి ఇంకోలాగ అన్న తారతమ్యం లేదని ఆయన స్పష్టం చేశారు. తాము అందరిని సమానంగా చూస్తున్నామని సభ్యులకు తెలిపారు. ముఖ్యమంత్రి జగన్ అందరిన్నీ సామానంగానే చూడాలని చెప్పడం జరిగిందని వివరించారు. మీ అందరి సహాయ సహకారాలు అందించి ప్రభుత్వాన్ని ముందుకు నడిపించాలని , ఆయా గ్రామాలలో నెలకొన్న సమస్యలను ఒక్కొక్కటి పరిష్కరించి అభివృద్ధికి పాటుపడాలని ఆయన కోరారు. ఎప్పటి వరకు మనం రాష్ట్రం హైదరాబాద్ అని చెప్పుకున్నామని అటువంటిది ఏమీ లేదన్నారు. సమావేశంలో ఆందోళనకు దిగి సభా సమయాన్ని వృదా చెయ్యవద్దని , ఆందోళన భయట చేసుకోవాలని,తక్షణమే భయటకు వెళ్ళిపోవాలని ఎంపిపి విజయలక్ష్మీ పండు హుకుం జారీచేసారు. ఈనేపధ్యంలో మాజీ జడ్పిటీసి మద్దాల సుబ్బారావు సమావేశంలోకి దూసుకురావడంతో అధికార పార్టీకి చెందిన ఎంపిటిసీలు , సర్పంచ్ రు సుబ్బారావుపై ఎదురుతిరిగారు.దీంతో వైసీపీ నాయకులు కుడుపూడి జిజ్జి తో పాటుగా పలువురు సమావేశంలోకి చొచ్చుకు రావడంతో సమావేశం మరింత గందరగోళపరిస్థితి నెలకొంది.ఈనేపద్యంలో మాజీ జడ్పిటీసి మద్దాల ఆదేశాల మేరకు టిడిపి ఎంపిటీసీలు, సర్పంచ్ లు సమావేశాన్ని బహిస్కరించారు.దీంతో కంగారు పడిన అధికార ప్రజాప్రతినిధులు సమావేశం నుంచి భయటకు వెళ్ళిపోయిన సర్పంచ్ లను మరళా తిరిగి సమావేశంలోకి తీసుకురావడం కొసమెరుపు.సమావేశంలో అధికారులు నియమ నిబంధనలు పాటించకపోవడంతోనే భయట వ్యక్తులు సమావేశంలోకి దూసుకువచ్చారని అధికార పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు అధికారులు నై మండిపడ్డారు.ఈసమావేశంలో పి గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు , జడ్పిటీసి గన్నవరపు శ్రీనివాస్, ఎంపిడిఓ తాడి శ్రీ ఆచార్యులు , తాహశీల్దార్ అనిల్ కుమార్ ,ప్రత్యే అధికారి తదితరులు పాల్గన్నారు.

## 25వ డివిజన్‌లో గడపగడపకు మన ప్రభుత్వం
## -పాల్గొన్న సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి, అధికారులు



కాకినాడ సిటీ, అక్టోబర్ 12,(ప్రభాతవార్త) : నగరంలో 25వ డివిజన్‌లో బుధవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. డివిజన్‌లోని భానువారివీధి, పాలెపువారివీధి ప్రాంతాల్లో సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి ఇంటింటికి వెళ్ళి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గడచిన మూడేళ్ళలో ప్రభుత్వం అందించిన లబ్ధిని ప్రజలకు వివరించారు. కౌడ ఛైర్‌పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి, అదనపు కమిషనర్ సీహెచ్ నాగనరసింహారావు, మాజీ కార్పొరేటర్లు, అధికారులు ఆయన వెంట ఉన్నారు. ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను పరిష్కరించాల్సిందిగా అక్కడే ఉన్న అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చంద్రశేఖరరెడ్డి మాట్లాడుతూ గడపగడపకు మన ప్రభుత్వం ద్వారా నేరుగా ప్రజల వద్దకు వెళ్ళి సమస్యలు తెలుసుకుని పరిష్కరించే అవకాశం దక్కడం ఒక ప్రజాప్రతినిధిగా ఎంతో సంతోషంగా భావిస్తున్నానన్నారు. ప్రజా సమస్యల పట్ల చిత్తశుద్ధి కలిగిన ముఖ్యమంత్రి ఈ రాష్ట్రాన్ని పరిపాలిస్తుండడం ప్రజల అదృష్టంగా పేర్కొన్నారు. నవరత్న పథకాలు ద్వారా పేదల జీవితాల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వెలుగులు నింపారన్నారు. కులమత రాజకీయాలకు అతీతంగా అర్హతే ప్రాతిపదికగా లబ్ధిదారులను ఎంపిక చేసి పథకాల సొమ్మును నేరుగా ఖాతాల్లో జమ చేసే విధానం ప్రభుత్వ పారదర్శకతకు నిదర్శనమన్నారు. రానున్న రోజుల్లో కాకినాడ నగరంలోని అన్ని డివిజన్లలోను పర్యటిస్తామని, ఎక్కడ ఏ సమస్య ఉన్నా సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ మాజీ డిప్యూటీ మేయర్ మీసాల ఉదయ్‌కుమార్, కార్పొరేషన్ కార్యదర్శి ఎం.ఏసుబాబు, టీపీఆర్వో మానే కృష్ణమోహన్, సచివాలయ ఉద్యోగులు, మాజీ కార్పొరేటర్లు జగన్నాథన్‌విజయ్‌కుమార్, రాగిరెడ్డి బన్ని, కామాడి సీతదశరథ్, నల్లబెల్లి సుజాత, బొర్రా రమణ, సంగాని నందం, కొప్పునాతి సత్యనారాయణ, వెలమల మల్లేశ్వరరావు, పేర్ల జోగారావు, పినపోతు సత్తిబాబు, చవ్వాకుల రాంబాబు, వాసిరెడ్డి రాంబాబు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

## మధ్యం షాప్ మా గ్రామంలో వద్దు



కొత్తపేట అక్టోబర్ 12 (ప్రభాత వార్త) : బిళ్ళకూరు గ్రామ పంచాయతీ పరిధిలో గల దేగలవారిపాలెం లో మధ్యం షాప్ వద్దు అని గ్రామస్తులు ఆందోళన చేపట్టారు.ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా గతంలో వానపల్లి పంచాయితీకి కేటాయించిన ప్రభుత్వ మధ్యం దుకాణం వానపల్లి ప్రజలు వ్యతిరేకించి ఆందోళన చేయుడంతో ఆ షాపును స్థానిక అధికారులు వానపల్లి నుంచి ఏవిధమైన ప్రజల అనుమతులు లేకుండా పై అధికారులకు తెలియకుండా ప్రభుత్వం స్థానిక అధికారులు వానపల్లి కి కేటాయించిన మధ్యం దుకాణాన్ని బిళ్ళకుర్రు పంచాయితీకి మార్పు చేయుడంతో. బిళ్ళకుర్రు గ్రామ ప్రజలు ఆందోళన చెయ్యడం జరిగింది. అక్కడ నుంచి 250 మంది ప్రజలు ఉన్న శివారు గ్రామం అయిన దేగలవారిపాలెం గ్రామానికి మార్చారు. ఈ విధంగా ప్రభుత్వం కేటాయించిన పంచాయితీ శివారు గ్రామం దేగలవారిపాలెంలో పెట్టడం, స్వాతంత్రము వచ్చిన నాటి నుంచి మా గ్రామములో ఏవిధమైన మధ్యం దుకాణాలు అనుమతించలేదు. ఇప్పుడు స్థానిక ప్రభుత్వ (సబ్) అదికారులు మా గ్రామ మనోభావాలను దెబ్బ తీసేవిధముగా మా గ్రామ ప్రజలు సబ్ అధికారులు మా గ్రామంలో పెట్టబోతున్న ప్రభుత్వ మధ్యం దుకాణాన్ని వెంటనే అనుమతి రద్దు చేసి ప్రభుత్వము ఎక్కడయితే అనుమతి ఇచ్చిందో అక్కడనే ఏర్పాటు చేయాలని గ్రామస్తుల ఆవేదన వ్యక్తం చేస్తు బుధవారం నాడు నిరసన కు దిగారు

## సహకార సంఘాలను సద్వినియోగం చేసుకోండి-డీసీసీబీ చైర్మన్ ఆకుల వీర్రాజు.



సీతానగరం అక్టోబర్ 12 ప్రభాతవార్త : సహకార సంఘాల ద్వారా రుణాలు తీసుకుని వాటిని సద్వినియోగం చేసుకోవాలని డిసీసీబీ చైర్మన్ ఆకుల వీర్రాజు అన్నారు. సీతానగరం సహకార సంఘం నూతన గోడౌన్ ప్రారంభోత్సవంలో శాసనసభ్యులు జక్కంపూడి రాజాతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆకుల వీర్రాజు మాట్లాడుతూ తక్కువ వడ్డీకి రుణాలు తీసుకుని వ్యాపార సంస్థలు, మిల్క్ కొనుగోలు కేంద్రాలు నెలకొల్పి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అన్నారు. సహకార సంఘాల ద్వారా వచ్చే సబ్సిడీ ఎరువులు, విత్తనాలను రైతులు వినియోగించుకోవాలని అన్నారు. సహకార సంఘాలను అభివృద్ధి కోసం డీసీసీబీ పూర్తి సహకారం అందిస్తుందని అన్నారు. ఐసీడీపీ నిధులు 52లక్షల రూపాయల వ్యయంతో గోడౌన్ నిర్మాణం చేపట్టడం జరుగగా చినకొండేపూడి, రాపాక, వెదుళ్లపల్లి, ముగ్గళ్ల సంఘాలకు నిధులు మంజూరు చేశామని అన్నారు. శాసనసభ్యులు జక్కంపూడి రాజా మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో అనేక సంఘాలకు నూతన భవనాలు నిర్మాణం ప్రారంభోత్సవం చేయడం జరిగిందని రైతు సంక్షేమానికి పెద్ద పీట వేసేందుకు ప్రభుత్వం అనేక రూపాల్లో సహకారం అందిస్తూన్నదని రైతు భరోసా కేంద్రాలు, బుల్క్ మిల్క్ యూనిట్ కేంద్రాలు, సబ్సిడీ ఎరువులు అందిస్తూన్నామని అన్నారు. మండలంలో పెట్రోల్ బంక్ నిర్మాణం కూడా న్యాయపరమైన చిక్కులు త్వరలో తీరిపోతాయని అన్నారు. రైతులకు 118 సంవత్సరాలుగా సేవాలందిస్తూన్న సంఘాలకు తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించడం ద్వారా తిరిగి రుణాలు తీసుకోవడంతోపాటు సంఘాల అభివృద్ధికి తోడ్పాటు అందించినవారు అవుతామని అన్నారు. సీతానగరం ప్రధాన రహదారి నిర్మాణం వాతావరణం అనుకూలంగా లేకపోవడం వల్ల ఇబ్బందులు ఏర్పడుతూన్నాయని ప్రజలు కొంత సహకరించాలని అన్నారు. అనంతరం ముఖ్య అతిధులు సన్మానం చేశారు. సీతానగరం సహకార సంఘం చైర్మన్ మట్ట వసంతరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుర్రాల జ్యోస్న, జెడ్పీటీసీ చల్లమళ్ల వెంకటలక్ష్మి, సర్పంచ్ కొండ్రపు ముత్యాలు, వైసీపీ కన్వీనర్ గంటా శ్రీను, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు డాక్టర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps